# 2

# ఆదియందు

*"దేవుడు – 'మన స్వరూపమందు మన పోలికెచొప్పున నరులను చేయుదము; వారు సముద్రపు చేపలను ఆకాశపక్షులను పశువులను సమస్త భూమిని భూమిమీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురు గాకనియు పలికెను.' దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను" (ఆదికాండము 1:26, 27).*

పతన ప్రారంభానికి అతి శ్రేష్ఠమైన చోటు ఆరంభం, మన అంశానికి సంబంధించి అది ఆదికాండం. ఆదికాండం 1:26, 27లో స్త్రీ కొరకైన దేవుని నమూనాను గూర్చిన మన ఆలోచనకు సంబంధించి రెండు ముఖ్యమైన ఆలోచనలు ఉన్నాయి. మొదటిది, "నరుడు" అని తర్జుమా చేయబడిన *adam* (ఆదాము) అనే హెబ్రీ పదం ఈ రెండు వచనాలలో "మానవ జాతి" అనే సాధారణమైన భావంతో ఉపయోగించబడింది. "Let Us make man *[adam]*" అని; తరువాత ఆయన "పురుషునిగాను, స్త్రీనిగాను" "వారిని సృజించెను." "మానవ జాతికి" బదులు "పురుషులు" అనేది ఉద్దేశమై ఉన్నట్టయితే *ish* అనే హెబ్రీ పదం (అంటే, "పురుషుడు," "భర్త" మరియు కొన్నిసార్లు "ఒక వ్యక్తి" అని అర్థమిస్తుంది) ఉపయోగింపబడియుండేది. హెబ్రీ పదాల్లో ఉన్న ఈ తారతమ్యం – సముద్రపు చేపలను ఆకాశ పక్షులను జంతువులను, భూమిమీద ప్రాకు ప్రతి జీవిని ఆదికాండం 1:28లో ఏలడమనేది ఆదాముకు *(adam)* – ప్రజలకు యివ్వబడింది – అందులో "స్త్రీ" కూడ చేర్చబడింది. ఆయన సృజించినవాటిని ఏలుటకు స్త్రీలకంటే పురుషులకు దేవుడు అనుగ్రహించింది ఏమీ లేదు. సర్వస్వమును ఏలే పని మరియు ఆధిక్యత పురుషునికీ, స్త్రీకీ యిచ్చాడు.

రెండవది, మనమందరం "పురుషులు," "స్త్రీలు" కూడ దేవుని సృష్టియై, ఆయన స్వరూపమందు చేయబడినవారం. దేవుడు భౌతిక రూపులేని ఆత్మయైయున్నాడు (యోహాను 4:23, 24), అంటే భౌతికమైన పోలికగా ఆయన మనలను చేయలేదు. ప్రస్తుత కాలంలో మన దేహాలు "భూ సంబంధమైన రూపులో" ఉన్నాయి అంటే భౌతిక దేహాలు దేవుని స్వరూపంలో లేవని అర్థం. మనం లేపబడినప్పుడు, "పరలోక సంబంధి పోలికను" మన దేహాలు ధరిస్తాయి (1 కొరింథీయులకు 15:49). ఆ సమయంలో అది "ఆత్మ సంబంధమైన శరీరమైయుంటుంది" (1 కొరింథీయులకు 15:44). దేవుని యొక్కయు క్రీస్తు యొక్కయు ఆత్మ సంబంధమైన శరీరమును పోలినది (1 యోహాను 3:2; ఫిలిప్పీయులకు 3:21). ఆత్మ జీవులు (హెబ్రీయులకు 1:13, 14), దూతలవలే లింగ

భేదం లేనివారు (మత్తయి 22:30 చూడు), అంటే, ఆత్మయైన దేవుడు లింగ భేదం లేనివాడైయుండాలి. ఇది సత్యమైయున్నందున, భౌతికంగాను, ఆత్మ సంబంధంగాను స్త్రీకంటే పురుషుడు ఎక్కువగా దేవుని పోలియున్నాడని భావించకూడదు.

దేవుడు మనలను ఆయన స్వరూపమందు సృజించాడు; వివేచన, ఉద్వేగాలు, ఫీలింగ్స్‌తో పాటు ఆయనవంటి ఆత్మ స్వభావంతో ఆయన మనలను నిర్మించాడు. పురుషులవంటి భౌతికమైన బలంగలవారుగా స్త్రీలను చేయకపోయినా, ఆయన వారికి తన స్వరూపాన్నే యిచ్చాడు – ఆయన ఆత్మ సంబంధమైన రూపు – పురుషులకిచ్చిన అదే రూపును వీరికినీ యిచ్చాడు. వారి భౌతికమైన రూపుల్లో స్త్రీ పురుషులు వ్యత్యాసంగా చేయబడ్డారు, కాని ఆత్మ సంబంధమైన వారి స్వరూపంలో వారు ఒకే విధంగా చేయబడ్డారు. వారు దేవుని స్వరూపంలో చేయబడ్డారు. ఆత్మ సంబంధమైన రూపంలో వారు ఒకరికొకరు అధికులు కారు, అధములూ కారు.

## సహచారియా లేక సేవకురాలా?

దేవుడు స్త్రీలను సేవకురాండ్రయిన సహకారులుగా చేశాడా? ఆదికాండము 2:18, 20ల్లో "help meet" అనే King James తర్జుమాను పట్టుకొని, పురుషునికి సహాయకురాలుగా స్త్రీ చేయబడినట్టు, అతని అవసరతలను తీర్చడమే ఆమె నిర్మాణంలోని ఏకైక ఉద్దేశమన్నట్టు కొందరు అర్థం చేసికొన్నారు. అది ఒక విషాదకరమైన తీర్మానం.

"సరియైన," "తగిన," "ఈడైన" అని తర్జుమా చేయబడిన *neged*కు (NASB సూచనలో ఉన్నట్టు) "జతయైన" లేక "పోల్చదగిన" (NKJVలో ఉన్నట్టు) కావచ్చు. ఇదే హవ్వను గూర్చిన ఆదాము తీర్మానంలా కన్పిస్తుంది, ఏలయనగా, అతడిలా అన్నాడు, "ఇది నా యెముకలలో ఒక యెముక నా మాంసములో మాంసము" (ఆదికాండము 2:23).

జంతువులలో ఏదీ ఆదాముకు సాటిగా లేదు; అవి అతనికి తగిన సహచరులు కావు. అవి అతనితో ఆత్మ సంబంధమైన స్థాయిని పంచుకోవు, సాంఘీక పరిధిలో అవి సహజీవనం చేయలేవు, తగిన లైంగిక సహచర్య కలిగియుండలేవు. స్వ జాతిని పుట్టించడంలో అతనితో సహకరించలేవు. అతనికి స్త్రీ కావాలి. వారిద్దరు ఒకరి అవసరతలను ఒకరు తీర్చుకొనేలా, అతని భౌతికమైన మేధస్సుకు సంబంధించిన, తన ఉద్వేగ స్వభావానికీ నిర్మాణానికీ సరిపోయిన ఒక వ్యక్తి అతనికి కావాలి.

తరచుగా వల్లించబడే ఐడియా నిజం కావచ్చు: దేవుడు ఆమెను అతని కాళ్ల క్రింద త్రొక్క ప్రయత్నించకుండునట్లు స్త్రీని ఆదాము కాళ్లలోనుండి తీయలేదు లేక అతనిపై అధికారం చేయునట్లు అతని శిరస్సులోనుండి ఆమెను చేయలేదు అయితే అతనికి సహచారిగా ఉండునట్లు అతని ప్రక్కలోనుండి ఆమెను తీశాడు. విలువలోను, గుణములోను స్త్రీ తక్కువైనది అనడానికి గాని పురుషునిచే అధికారం చెలాయించబడేలా గాని ఆదికాండం ఏమీ చెప్పదు. ప్రత్యేక విధమైన సహవాసమందు మానవ అవసరతను నెరవేర్చడానికి దేవుడు స్త్రీని సృజించాడు.

## సహజమైన ఏర్పాటు

పురుషుని సహచరిగా స్త్రీని సృజించినందుకు ఇతర కారణాలున్నాయి. ఆదాముకు సహచారిగా ఉండడానికి మరొక పురుషుని సృజించడానికి బదులు, దేవుడు స్త్రీని సృజించాడు. "పురుషుడు తన తండ్రిని తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును; వారు ఏక శరీరమైయుందురు" అనేది నరుని కొరకు దేవుని ఏర్పాటైయుంది (ఆదికాండము 2:24).

పురుషుని సహజమైన లైంగిక భాగస్వామియై ఉండనుద్దేశించి దేవుడు స్త్రీని నిర్మించాడు. ఆమె మరొక స్త్రీకి ఉద్దేశించబడింది కాదు. మరొక పురుషునికి బదులుగా ఆమె అతనికి లైంగిక భాగస్వామియై ఉండేలా దేవుడు ఆమెను సృజించాడు. ఇది దేవుని సహజమైన క్రమము అని పౌలు నొక్కి చెప్పాడు. అన్యజనుల యొక్క విపరీతమైన పాపపు చేష్టలు దేవుని ఏర్పాటుకు వ్యతిరేకమైనవంటూ అతడిలా రాశాడు: "అందువలన దేవుడు తుచ్ఛమైన అభిలాషలకు వారిని అప్పగించెను. వారి స్త్రీలు సయితము స్వాభావికమైన ధర్మమును విడిచి, స్వాభావిక విరుద్ధమైన ధర్మమును అనుసరించిరి. అటువలె పురుషులు కూడ స్త్రీయొక్క స్వాభావికమైన ధర్మము విడిచి, పురుషులతో పురుషులు అవాచ్యమైనదిచేయుచు, తమ తప్పిదమునకు తగిన ప్రతిఫలమును పొందుచు ఒకరియెడల ఒకరు కామతప్తులైరి" (రోమా 1:26, 27). మోషే ద్వారా యివ్వబడిన ధర్మశాస్త్రము యిలా అంది, "ఒకడు స్త్రీతో శయనించినట్టు పురుషునితో శయనించిన యెడల వారిద్దరు హేయక్రియనుచేసిరి గనుక వారికి మరణశిక్ష విధింపవలెను; తమ శిక్షకు తామే కారకులు" (లేవీయకాండము 20:13). ఒకరుకొకరు సహవాసులుగా ఉండునట్లు దేవుడు స్త్రీ పురుషులను సృజించాడు. పురుషులకు పురుషులు, స్త్రీలకు స్త్రీలు లైంగిక భాగస్థులుగా ఉండునట్లు ఆయన నిర్మించలేదు.

## రూపము పనిని సూచిస్తుంది

స్త్రీ పురుషుల బాంధవ్యంలో వారు చేసే పనుల ద్వారా కొంతవరకు వారి స్వరూపమును కనుగొనవచ్చు. 1 కొరింథీయులకు 6:13ఎ లోని పౌలు యొక్క ప్రతిపాదన కొరింథులోని క్రైస్తవులు తప్పుగా వర్తింపజేసినట్టు సూచించవచ్చు. "భోజన పదార్థములను కడుపునకును, కడుపు భోజన పదార్థములకును నియమింపబడియున్నవి" అని అతడన్నప్పుడు, తేలికగా గుర్తింపగల సత్యాన్ని తెలిపాడు. కడుపు చేసే పనిని బట్టి దానిని దేవుడు ఏ పని నిమిత్తం చేశాడో తీర్మానించవచ్చు. అలాగే మానవ శరీరములోని యితర అవయవాల సరియైన ఉపయోగాన్నీ దేవుడు సృజించినవాటి యొక్క పనులనూ తీర్మానించగలం.

స్త్రీ పురుషులు ఏవి శ్రేష్ఠంగా చేయగలరో గమనించడంవలన దేవుడు వారికొరకు ఉద్దేశించిన కొన్ని కార్యములను మనం తీర్మానించగలం. పురుషులు కాదు స్త్రీలే పిల్లలను కనడానికి నియమింపబడినట్టు మనం తీర్మానించుటకు దేవుని బయల్పాటు, అవసరం లేకపోయిన, యివ్వబడింది (1 తిమోతి 5:14). అనేక విషయాలలో వారి వారి పాత్రలను

స్త్రీ పురుషుల యొక్క నిర్మాణము, స్వభావము తీర్మానిస్తాయి. ఏదియెలాగున్నా, కొన్నిసార్లు, మనలో ఉన్న పక్షపాతమే సహజం కాని పాత్రలను స్త్రీ, పురుషులు నిర్వహించేటట్లు చేస్తుంది: వంట చేయడం, యింటిని క్లీనింగ్ చేయడం, లేక తోట పని చేయడంలాంటివి. సహజ నిర్మాణాన్ని బట్టి గాని, లేక దేవుని బయల్పాటువలన గాని విధింపని నిర్బంధాలను రూపొందించకుండ జాగ్రత్తపడదాం.

స్త్రీలు ఒక గ్రూపుగా పురుషులంత బలవంతులు కారనేది వాస్తవమైనప్పటికీ (1 పేతురు 3:7) తరచుగా పురుషుల పని అని భావించబడిన కార్యకలాపాలను జరిగించడానికి స్త్రీలు చాలనివారని భావం కాదు. అలాగే, సాధారణంగా స్త్రీల బాధ్యతలుగా భావించబడినవాటిని మూర్ఖ బలంతో గాక నైపుణ్యం కావలసిన అనేక కార్యాలను పురుషులు నేర్పుతో చేయగల సామర్థ్యం గలిగియున్నారు.

పురుషుని నిర్మాణమే నాయకులుగా ఉండడానికి దేవుడు వారిని ఉద్దేశించినట్టుగా సూచిస్తున్నట్టుంది. స్త్రీలకంటె ఎక్కువ బలమైన అధికార స్వరం కలిగియున్నట్టు కన్పిస్తారు. మొత్తంమీద, వారికి భౌతికంగా (శరీర సంబంధంగా) ఎక్కువ బలం ఎక్కువ సహనము కలిగియుంటారు. ఇటీవలి సాంకేతిక పరిజ్ఞానపు పురోభివృద్ధి ఆలాటి ఆధిక్యత యొక్క ప్రాధాన్యతను తగ్గించింది, అయినా, నాయకత్వపు పాత్రలను వహించడానికి పురుష లక్షణాలు పురుషులకు విశిష్ఠతనిచ్చాయి.

సమాజము నిర్ధారించినవాటికి భిన్నమైన స్థానాన్ని పొందడానికి క్రైస్తవ స్త్రీ పురుషులకు హక్కు ఉంది. ఆలాగే, పారంపర్యమైన పాత్రలను క్రైస్తవులు భంగం చేసే స్వాతంత్ర్యం గలవారనడం అవివేకం. అతని లేక ఆమె మొండి కార్యములు క్రీస్తు పనిని ఆటంక పరచినట్టయితే, క్రైస్తవులు తప్పక దేవుని చిత్తాన్ని అతిక్రమించువారై, అతిక్రమించునదై యుంటుంది. ఇతరులకు మేలు కలిగించడానికి బదులు స్వాతంత్ర్యం నాశనం చేసేదైతే, ఆలాటి క్రైస్తవ స్వాతంత్ర్యాన్ని లోబరచవలసియుంటుంది (1 కొరింథీయులకు 9:19–23), ప్రత్యేకించి, అది సహోదరుని తొట్రుపడజేయునదైయుంటే. పౌలు యిలా రాశాడు: “మాంసము తినుట గాని, ద్రాక్షారసము త్రాగుటగాని, నీ సహోదరుని కడ్డము కలుగజేయునది మరేదియు గాని, మానివేయుట మంచిది” (రోమా 14:21).

## ముగింపు

స్త్రీ పురుషులకు సంబంధించిన బాంధవ్యాలు బాధ్యతల విషయంలోని ఏ (అప్రోచ్) విధానమైనా దేవుని సృష్టియొక్క ఉద్దేశాలకు తగిన ఆలోచనను యివ్వవలసియుంటుంది. వీటిలో కొన్ని స్త్రీ పురుషుల నిర్మాణము స్వభావములనేవాటిచే తీర్మానించవచ్చు. దేవుని బయల్పాటును శ్రద్ధగా పఠించడంవలన తక్కినవాటిని నేర్చుకొనవలసియుంటుంది.